# ఇ–హాజరు

పాఠశాల విద్యారంగ సంస్థ, బయోమెట్రిక్ విధానంలో ఇ–హాజరును ప్రారంభించుటకు 41,601 ప్రభుత్వ పాఠశాలలలో ఒక లక్ష బయోమెట్రిక్ హాజరు యంత్రములను రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టుటకు నడుం కట్టింది. ఈ విధానంలో జీవసంబంధమైన వేలిముద్రలు లేక కంటి సంబంధిత గుర్తింపులను పరిగణనలోకి తీసుకుంటారు.

ఇ–హాజరు పరికరము ద్వారా అన్ని ప్రభుత్వరంగ పాఠశాలలలోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల రోజువారీ హాజరును తప్పనిసరిగా తీసుకోవాలి.

ఈ బయోమెట్రిక్ పరికరమును ప్రతి పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు లేక ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉంటుంది. అతడు / ఆమె ఈ పరికరమును ఉపయోగించి వేలిముద్ర / కంటిపాప ప్రామాణీకముగా హాజరును నిర్ధారించవలెను.

- ఈ పరికరమును అత్యంత జాగ్రత్తగా ఉపయోగించవలసి ఉంటుంది. దానిని క్రింద పడవేయడం గాని, గోటితో గీరడం గాని లేక ఎటువంటి దురుపయోగము గాని చేయరాదు. దీనిని ఉపయోగించిన తరువాత జాగ్రత్తగా భద్రపరచవలసి ఉంటుంది.
- ఈ పరికరము గోడకు అమర్చి లేదా టేబుల్‌పై ఉంచి లేదా ప్రతి తరగతి గదికి తీసుకువెళ్ళి విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల హాజరును తీసుకోవలసి ఉంటుంది.

విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల ఆధార్ కార్డులోని వివరాలను కేంద్రీయ సేవా నియంత్రణ పరికరము ద్వారా ఎప్పటికప్పుడు హాజరును ప్రామాణికముగా పరిగణించాలి. ఈ విధానంలో

- జన సంఖ్యా సంబంధిత వివరాలతో పాటు ఆధార్ నెంబరును UIDAI యొక్క **Central Identity Data Repository (CIDR)** కు నిర్ధారణకై ముందస్తుగానే పంపవలెను.
- ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల వివరాలను తమ దగ్గర ఉన్న వివరాలతో పోల్చి **CIDR** తమ అభిప్రాయమును లేక సమ్మతి / అసమ్మతిని తెలుపుతుంది.

ఆధార్‌కార్డ్ సంబంధిత వివరాలను ప్రామాణీకముగా తీసుకొని ప్రతి విద్యార్థికి ఒక **QRకోడ్** (సత్వర హాజరు) ను అతను/ఆమె యొక్క నోట్‌బుక్‌లో గాని పరీక్ష అట్టపై గాని ముద్రించటం లేదా అంటించడం జరుగుతుంది.

## హాజరు తీసుకొను విధానం :

- విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు తీసుకొను సమయంలో విద్యార్థులు QRకోడ్ / ఉపాధ్యాయుల ట్రెజరీ నెంబరు Scaning చేసి వారి వేలిముద్రను వారికై కేటాయించబడిన స్థానములో Biometric Scanning చేయబడును. హాజరు వేయు సమయములో విద్యార్థుల/ఉపాధ్యాయుల వివరములను ఆధార్ సెంట్రల్ సర్వర్ నిర్ధారించిన తరువాత ప్రామాణికముగా తీసుకొనబడును.
- ఒకవేళ ఏ పరిస్థితులలోనైనా విద్యార్థి / ఉపాధ్యాయుల బయోమెట్రిక్ నిర్ధారణ పదేపదే పనిచేయని యెడల కంటిపాప ఆధారిత పరికరమును ఉపయోగించి హాజరును Eye Scanning ద్వారా నిర్ధారించాలి.
- విద్యార్థులు ఉదయం ఒక సారి తమ హాజరును ప్రామాణికముగా ఇవ్వవలసి ఉంటుంది.
- ఉపాధ్యాయులు తమ హాజరును రోజుకు రెండుసార్లు (ఉదయం / సాయంత్రం)ఈ – హాజరు పరికరము ద్వారా ఇవ్వవలసి ఉంటుంది.
- ప్రస్తుతము అమలులో ఉన్న హాజరు పద్ధతిని, ఈ – హాజరు పద్ధతి పూర్తిగా స్థిరీకరించే వరకూ కొనసాగించవలసి ఉంటుంది.

- ఒక వేళ 'Data Services' ఏ కారణం చేతైనా పనిచేయనట్లైతే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తత్సంబంధ సహాయకులకు తమ ఇబ్బందిని పరికరములో గల "Request Tracking System' (RTS) లో **www.cse.ap.gov.in** ద్వారా తమ సందేహములను Online ద్వారా నివృత్తి చేసుకొనవలెను.

  హాజరును నమోదు చేయుటకు ప్రతి విద్యార్థి / ఉపాధ్యాయులు తమ వేలిముద్రలను చేసి పరికరములో పొందుపరచుకొనవలెను.

## ఇ–హాజరులో ఎటువంటి అవరోధములు లేకుండునట్లు ధృవీకరించు విధానములు

- చేతులను శుభ్రంగా ఉంచుకొనవలెను.
- పొడిబారిన వేళ్ళుఐతే తడి వస్త్రముతో తేమగా ఉండునట్లు చూడవలెను.
- చమట పట్టిన వేళ్ళుఐతే, చేతులు తుడుచుకొని ముద్ర వేయాలి.
- వేలి చివరి భాగముతో, మెల్లగా పరికరము పై వత్తాలి.
- బొటన వేలైనా / ఏ వేలైనా కేవలం పై భాగమునే ఉపయోగించాలి.

## Biometric - Iris నిర్ధారణ కొరకు

- తలను పైకెత్తి, కంటిని పరికరమునకు అభిముఖముగా ఉంచాలి.
- సూటిగా చూడాలి.
- కోపం ప్రదర్శించినట్లుగా కళ్ళు విశాలంగా తెరవాలి.
- ఆపరేటర్ యొక్క సూచనలను అనుసరించాలి.
- TAB నుండి ఒక అడుగు (Ift) దూరములో కంటిని ఉంచాలి. కన్ను, దూరముల క్రమము సమ లేఖనములో ఉండగా పచ్చని కాంతి ప్రసరిస్తుంది.
- Iris Camera ( పరికరము)ను తాకడముగాని, చేతిలోనికి తీసుకొనడము గాని చేయరాదు ( దీని అర్థమేమిటి? తాకకుండా దీనిని తరగతి గదిలోనికి తీసుకు వెళ్ళడం ఎలా?లేక దీనిని ఒక నిర్దేశిత స్థానంలో అమర్చవలెనా?)

  AP Online మరియు CGG చే అభివృద్ధి చేయబడిన ఈ – హాజరు దరఖాస్తుల యొక్క అనేక తప్పుడు సంకేతములపై సరియైన చర్యలను చేపట్టవలసి ఉంది.

## జిల్లాల వారీగా ఉపయోగించబడే దరఖాస్తు గురించి తెలుసుకొనుట చాలా ముఖ్యము

AP Online దరఖాస్తు :

login Button ను క్లిక్ చేయవలెను.

పరికరముతో అను సంధానము చేయుటకు ఒకే సారి ధృవీకరణ (Onetime authentication):

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు/ఉపాధ్యాయులు తమ ఆధార్ సంఖ్యను నిర్ధారణకై పరికరమునకు అను సంధానం చేయాలి. ఆధార్ సంఖ్యను ప్రవేశపెట్టిన తరువాత Proceed బటన్ ఉపాధ్యాయుల వివరములకై క్లిక్ చేయాలి. తరువాత పాఠశాల,ఉపాధ్యాయుల వివరములు తెరపై కనబడతాయి. ప్రదర్శింపబడిన వివరములు ఆధార్‌తో నిర్ధారించి సరియైనవి ఐతే "Proceed" బటన్‌ను నొక్కి పరికరమును సమాయత్త పరచవలెను.

మళ్ళీ 'Home Page' లో పాఠశాల వివరాలను ప్రదర్శించిన స్థానంలోని నాలుగు బటన్లను చూడవలెను.

1. Attendance Capture

2. Update Student Roll ID and Section

3. Reports

4. Data Sync.

‘Attendence Capture’ బటన్‌ను క్లిక్ చేయవలెను.

ప్రదర్శితమైన తెరపై

- “Enter Id”, Roll ID ని నమోదు చేశాక –ID (గుర్తింపు) వివరాలు తెరపై కనపడతాయి.
- “Verify“ బటన్ క్లిక్ చేసి మీ వేలిని ‘Finger Print Scanner’ పై ఉంచాలి లేదా IRIS పరికరముపై కంటిపాపను గుర్తించు వరకు కంటిని ఉంచాలి.

  ‘Aadhar Server’ ఆధారంతో మీ వివరాలను నిర్ధారిస్తుంది. నిర్ధారణ విజయవంతమైతే, తెరపై (√) గుర్తు వస్తుంది. ఇది విద్యార్థి/ఉపాధ్యాయుల వివరాలు సరియైనవిగా నిరూపిస్తుంది.

  విద్యార్థి యొక్క ID/సెక్షన్ Update చేయదలచిన చో ‘హోమ్ పేజిలో “ Update Student Roll ID and Section” ను క్లిక్ చేయాలి.

- ఈ బటన్ ను క్లిక్ చేసిన తరువాత Roll ID మరియు సెక్షన్ Edit చేసి, మార్పులు చేయవచ్చు. ఒకసారి ఇది పూర్తి అయిన తరువాత ‘ Submit’ బటన్‌ను క్లిక్ చేయవలెను.

  మీరు రిపోర్ట్‌లను చూడదలచినట్లయితే హో మ్ పేజినున్న ‘Reports’ అను బటన్ ను నొక్కవలెను.

- ☐ ఈ చిత్రము కనిపిస్తుంది. పట్టిక లోని వర్గమును ఎంచుకొనవలెను. ఎంచుకొనిన వర్గము ఆధారంగా స్క్రీన్ పైన రిపోర్ట్‌లు కనిపించును.

## <u>CGG అప్లికేషన్</u>

## <u>యాప్ (APP) లో ప్రవేశించుటకు</u>

- పరికరములో స్థాపించబడిన యాప్స్ నుండి యాప్ ను ప్రారంభించుటకు Govt of AP అను ఐకాన్ ను(ICON) మరియు ‘APSEDAEBAS’ అను లోగోను ఉపయోగించవలెను.
- యాప్‌లోకి ప్రవేశించుటకు ఐకాన్‌ను తాకవలెను.
- ఈ యాప్ ఆప్ సిస్టమ్‌లో కొన్ని అనుమతులకు సంసిద్ధులను చేస్తుంది.

  తదుపరి యాప్‌ను కొనసాగించవలెను.

## <u>పరికరము ఉపయోగించు విధానం</u>

- యాప్ తెరువబడిన తరువాత కుడిచేతి వైపు చిత్రం కనిపిస్తుంది.
- తెరపై Popup విండో ప్రదర్శించబడి పరికరము (TAB) కు జత చేయబడిన బయోమెట్రిక్ స్కానర్ ను ఉపయోగించుటకు అనుమతి కోరుతుంది.
- ఇప్పుడు చెక్ బాక్స్‌ను ఎంచుకొని O.K అని క్లిక్ చేయవలెను.

  పరికరమును సమాయత్త పరచుటకు మొదట Key-in చేయవలెను

- 11 అంకెలు గల UDISE Code ఇది పాఠశాల కోడ్
- విద్యార్థిని గుర్తించుటకు Key-in No.4
- ఉపాధ్యాయులను గుర్తించుటకు Key-in No.7
- ఇప్పుడు ‘Initialise’ పైన క్లిక్ చేయవలెను

తదుపరి తెరపైన ఆ పాఠశాల ఉపాధ్యాయుడు/ని యొక్క ఏడు అంకెలు గల ట్రెజరీ ID ని నిర్ధారించే ఆప్షన్ కనిపిస్తుంది. ID వివరాలు అందించినచో పరికరము ఆ పాఠశాలకు సమాయత్తమైనట్లే.

**తెరపై కనిపించే అంశాలు**

- పైన ఎర్రని అక్షరముతో పాఠశాల పేరు కనిపిస్తుంది.
- విద్యార్థి లేక టీచర్ యొక్క హాజరు నమోదు చేయు ఆప్షన్
- Key-in నెంబర్ కొరకు Virtual key board మరియు QR Scanning సదుపాయము

బయోమెట్రిక్ నిర్ధారణ

- విద్యార్థి హాజరు, నమోదు కొరకు ‘Student’ను ఎంచుకొనవలెను. ఉపాధ్యాయుల హాజరు కొరకు ‘Teacher’ ను ఎంచుకొనవలెను.
- ఎంపిక ఆధారంగా తత్సంబంధ స్క్రీన్స్ ప్రదర్శించబడును.
- ‘ Student or Teacher’,ఎంపికకు సంబంధించిన “ అంకెల పరిమితి ముందుగానే పరికరంలో అమర్చబడి యుండట చే తగు జాగ్రత్తతో అంకెలను enter చేయవలెను.
- ఒక సారి అవసరమైన సంఖ్యలను Key-in చేయగానే లేదా విద్యార్థి లేదా టీచర్ కు ఇవ్వబడినQR Scan చేయబడిన వెంటనే బయోమెట్రిక్ స్కానర్ ప్లీజ్ ప్లేస్ ద ఫింగర్’ అను వాయిస్ తో సిద్ధం అవుతుంది.
- వేలి ముద్ర నమోదుకు ఎర్ర లైట్ బయోమెట్రిక్ స్కానర్ పై వెలుగుతుంది.
- ఎర్ర లైట్ పోయే వరకు వేలును బయోమెట్రిక్ స్కానర్ పైనే వుంచవలెను.
- ఒక సారి వేలి ముద్ర నమోదు నిర్ధారణ విజయవంతంగా పూర్తి అవగానే సర్వర్ కు హాజరు నమోదు నిర్ధారణ విన్నపం అంది విద్యార్థి లేదా ఉపాధ్యాయుల హాజరు నమోదు, నిర్ధారణ జరిగినట్లే.

ప్రవేశ పెట్టబడిన డేటా / నిర్ధారణ ప్రతి స్పందన / ఆ రోజు యొక్క హాజరు స్థితిని అనుసరించి ఈ క్రింది ఫలితాలు ప్రదర్శించ బడతాయి.

ప్రతి ఒక్క విద్యార్థి / ఉపాధ్యాయుల వివరముల నిర్ధారణకు 20 సెకన్ల కంటే ఎక్కువ సమయం పట్టదు.